# బైరాగులు

బైరాగులు జీవితాన్నంతా వడబోసిన వేదాంత ధోరణి కలిగి, ప్రపంచమంతా మిథ్యఅన్నట్లు ఉంటారు. వీరు మాట్లాడేటప్పడు హింది, బెంగాలీ కలిపిమాట్లాడుతుంటారు. వీరిలో వైష్ణవ సాంప్రదాయం, శైవ సాంప్రదాయం మధ్య సాంప్రదాయపరులున్నారు. కొందరు గెడ్డాలు, మీసాలతోను కొందరు తల శిఖలుపైకి కట్టుకొని కనిపిస్తారు.

వీరి వేషదారణ : భుజములకు మెడకు దండ, తలపై జట్టుముడి, కాషాయిబట్టలు ధరిస్తారు. కబీరుదాసు కీర్తనలు రామదాసు కీర్తనలు తత్వాలు పాడుతూ ఇంటి ఇంటికి తిరుగుతుంటారు.

దునియామే ఏక్ బైరాగీ కీయేలోక్ లటాదియే

దో బైరాగీకేదో లోటాదియే

తీనీ బైరాగీ కీ తిన్‌లోటాదియే చార్ బైరాగికి చార్ లోటాదేదియే

కలకత్తామే సాధుసాలగ్రాం దియే

పాంవ్‌కు చాఫక్‌దియే కుతే కూలకేదియే

పీనేకూ లోటాదియే హంకు ఖానాదియే

జీవితం క్షణికమని, ఆ కొద్ది జీవితంలో మనిషి సత్కార్యాలను ఆచరించి ముక్తి పొందవలెనని ఇహలోక సుఖంలు తృణప్రాయమైనవి అందువలన మనిషి మోక్షప్రాప్తికై సత్కార్యంలు ఆచరించవలెననే వేదాంత ధోరణిలో తత్వాలు పాడుతూ ప్రజల మనసులను ఆధ్యాత్మిక చింతనవైపు మరలునట్లుగా చేస్తారు. ఈ కళారూపము ప్రజలలో వేదాంత ధోరణి పెంపొందించుటకు దోహదపడుతుంది.